# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 15, మే 2024 | 8 పేజీలు


## ప్రజల్లో కాంగ్రెస్‌పై వ్యతిరేకత పెరిగింది



- రుణమాఫీ చేస్తానని దేవుళ్లపై ఒట్టేసిన రేవంత్ రెడ్డిని నమ్మలేదు
- కేసీఆర్‌కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు
- పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు ముచ్చెమటలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

సిరిసిల్ల బ్యూరో, మే 14, ప్రభాతవార్త: ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు చేయకపోవడంతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత కనిపించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు తెలిపారు. మంగళవారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ పార్టీ గెలుపుకోసం కష్టపడిన గులాబీ సైనికులకు ధన్యవాదాలు తెలిపారు.

2లో...

## పరీక్ష ఏదైనా ఫలితాల్లో అగ్రగామి అల్ఫోర్స్

**సిబిఎస్ఈ 10, 12 వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులతో అల్ఫోర్స్ జయకేతనం**



కరీంనగర్,ప్రభాతవార్త: పరీక్ష ఏదైనా ఫలితాల్లో అగ్రగామిగా నిలుస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం ప్రకటించిన 10,12వ తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ సి.బి.యస్.ఇ.కి చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం చాలా గొప్ప విషయమని ఆయన అన్నారు.

2లో...

## ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతరం నిఘా



**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్,ప్రభాతవార్త: ఈవీఎంల స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత కోసం నిరంతరం గట్టి నిఘా ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.

5లో...








- రెవెన్యూ, ఎంపీడీవో ఆఫీస్‌ల్లో ఖాళీ కుర్చీలు
- వరుసగా మూడు రోజులు సెలవులచ్చిన సరిపోని వైనం
- ఎన్నికల సాకుతో విధులకు డుమ్మా
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు

## ప్రభుత్వ కార్యాలయాల్లో పత్తాలేని అధికారులు



కోనరావుపేట,ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరుసగా మూడు రోజులు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు వచ్చాయి. సోమవారం ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది బాగా అలసిపోయారని మంగళవారం విధులకు డుమ్మా కొట్టారు.

2లో..

## జూన్ 4న కరీంనగర్ ఫలితాలు షాక్ ఇవ్వబోతున్నాయ్

**- బీజేపీ అభ్యర్థి బండి సంజయ్**



కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త : జూన్ 4న వెలువడే కరీంనగర్ పార్లమెంట్ ఫలితాలు షాక్ ఇవ్వబోతున్నామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన కరీంనగర్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు.

2లో...

# ప్రజల్లో కాంగ్రెస్‌పై వ్యతిరేకత పెరిగింది

మొదటి పేజీ తరువాయి..

పార్టీ ఐదు మాసాల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవం పాలైన తరువాత రకరకాల కుట్రలు, కుతంత్రాలు జరిగిన కొంత మంది పార్టీని వదిలిపెట్టి వెళ్ళిన పట్టుదలతో రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు అద్భుతంగా పని చేశారని కొనియాడారు. ఒకవైపు క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు బలంగా పనిచేయడంతో పాటు సోషల్ మీడియా ద్వారా ప్రత్యర్థులు చేసే విమర్శలను తిప్పికొట్టడం జరిగిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పోలీసులతో భయపెట్టాలని చూసిన సామాజిక మాధ్యమాల ద్వారా పార్టీ ఆలోచనలను ప్రజలకు తెలియజేశామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో కెసిఆర్ బస్సుయాత్ర ఒక మలుపు తిప్పిందని, బస్సు యాత్రతో రెండు పార్టీలు బిజెపి, కాంగ్రెస్‌లకు ముచ్చెమటలు పట్టాయని తెలిపారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు రాష్ట్ర వ్యాప్తంగా గులాభీ సైనికుల్లో ఆత్మవిశ్వాసం కనిపించిందని క్యాడర్‌లో స్పష్టమైన నమ్మకం ఉందన్నారు. ఎక్కడ చూసిన ప్రజల నుంచి మంచి ఆదరణ కనిపించిందని కెటిఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులను తిరగదోడుతూ ఫోన్‌ట్యాపింగ్, మేడిగడ్డల పేరిట కెసిఆర్ ఆనవాళ్లు కనిపించకుండ చేసే ప్రయత్నాలతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహంతో ఉన్నారని కెటిఆర్ వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో రుణమాఫీ, దాన్యానికి బోనస్, తులం బంగారం, మహిళలకు 2500, పించన్‌లు ఇవ్వకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత ఓట్ల రూపంలో కనిపించబోతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ అంశంపై దేవుండ్లపై ఒట్లు వేసిన ప్రజలు నమ్మలేదన్నారు. తాగునీటి కోసం మహిళలు రోడ్డెక్కాల్సిన పరిస్థితులు దాపురించాయని తెలిపారు. బిజెపి పది సంవత్సరాలలో నలుగురు ఎంపీలను గెలిపించిన ఏమీ చేయలేదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వ హయంలో అడ్డగోలుగా నిత్యావసర సరుకుల దరలు, సిలిండర్, పెట్రోల్ దరలు పెరిగాయని తెలిపారు. తాము 17 పార్లమెంట్ సీట్లలో సగం వరకు బిసీ అభ్యర్థులకు కేటాయించి సామాజిక న్యాయం పాటించామని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు బిఆర్ఎస్ నుంచి వచ్చిన నాయకులకు టికెట్లు ఇవ్వడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్నారు. బిఆర్ఎస్‌కు ఒక సీటు వస్తే ఎక్కువని అన్న సిఎం రేవంత్ రెడ్డి, బిజెపికి చెమటలు పట్టించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ డిల్లీలో



కుస్తీలు, గల్లీల్లో దోస్తీలాగా వ్యవహరించిందని ఆరోపించారు. కరీంనగర్, నిజామాబాద్, సికింద్రాబాద్‌తో పాటు ఏడు చోట్ల కాంగ్రెస్ పార్టీ డమ్మీ అభ్యర్థులను బరిలో దింపి బిజెపి గెలిచేందుకు సిఎం కష్టపడ్డారని ఎద్దేవా చేశారు. దేశంలో ఎన్‌డిఏ, ఇండియా కూటములకు స్పష్టమైన మెజారిటీ రాదని ప్రాంతీయ పార్టీలే నిర్ణయాత్మక పాత్ర పోషించనున్నాయని కెటిఆర్ తెలిపారు. చిల్లర మల్లర పనులు తీసుకుని ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రయతన్నం చేసిందని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ క్యాడర్ బలంగా ఉండడంతో మంచి మెజారిటీ స్థానాలు సాదించబోతుందని ప్రకటించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారని ఇది బలమైన పునాదిగా నిలుస్తోందని స్థానిక సంస్థల్లో సత్తా చాటుతామని తెలిపారు. గులాభీ సైన్యం గుండెనిండా ఆత్మస్థైర్యంతో ఈ ఎన్నికల్లో రెండు పార్టీలకు చుక్కలు చూపించిందని తెలిపారు. ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైన కాంగ్రెస్ పార్టీ బుద్ది తెచ్చుకుని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, గజబీంకార్ రాజన్న, కోడి అంతయ్య , కల్వకుంట్ల గోపాల్‌రావు, ఎండి సత్తార్, దార్నం లక్ష్మినారాయణ, బండి దేవదాస్, పడిగెల రాజు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 4న కరీంనగర్ ఫలితాలు షాక్ ఇవ్వబోతున్నాయ్

మొదటి పేజీ తరువాయి..



మంగళవారం ఆయన కరీంనగర్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. మంగళవారం ఆయన కరీంనగర్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు... కరీంనగర్ ప్రజలతో ముచ్చటించారు.. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. హిందువులంతా ఏకమైతే ఫలితాలెలా ఉంటాయో కరీంనగర్ ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారని తెలిపారు... ఆ రోజు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డాక్టర్లను పక్కనపెట్టుకుంటే మంచిదని సంచలన వాఖ్యలు చేశారు...



ఓట్ల కోసం కాంగ్రెస్ నేతలు అనేక అడ్డదారులు తొక్కారనీ ఆరోపించారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలాన్నారు. రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందుల్లో ఉన్నారన్నారు.. ఇచ్చిన హామీల అమలుకు విధివిధానాలు రూపొందించాలని, లేనిపక్షంలో ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం ఓటరు మహాశయులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పరీక్ష ఏదైనా ఫలితాల్లో అగ్రగామి అల్ఫోర్స్

మొదటి పేజీ తరువాయి..






మంగళవారం కరీంనగర్‌లోని వావిలాలపల్లి అల్ఫోర్స్ టైనిటాట్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల విజయోత్సవ సభను ఆయన నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అల్ఫోర్స్ సి.బి.యస్.ఇ 10వ తరగతితో పాటు 12వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉతీర్ణత సాధించామన్నారు. అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను అభినందించారు.. చక్కటి ప్రణాళికలతో, నిరంతర పర్యావేక్షణతో విద్యార్థులకు వివిధ దశల్లో పలు పరిక్షలు నిర్వహించి అంశాలలో పట్టు సాధించే విధంగా చేశామన్నారు. అందుకు ఫలితంగా సి.బి.యస్.ఇ ఫలితల్లో పైచేయి సాధించడమే నిదర్శనమని చెప్పారు.

**10వ తరగతి ఫలితాలు..** వి.శ్రేయాష్ రెడ్డి, జె.చైత్ర 500 మార్కులకు 493 మార్కులు సాధించి 98.6% తో అగ్రస్థానంలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. ఎ.అక్షయ 487, ఎం.లక్ష్మి నంయుక్త 487 మార్కులతో 97.4%, జి.సహస్ర, డి.రుత్విక్, జి.లాన్యశ్రీ 486 మార్కులు 97.2%, జె.నరయు, టి.స్వరజ్ఞ 485 మార్కులు 97%, తదీతర విద్యార్థులు చాలా ప్రశంసనీయు మార్కులు సాధించడం చాలా అభినందనీయమని చెప్పారు. 219 మంది విద్యార్థులకు గాను 89 మంది విద్యార్థులు 90% పైగా మార్కులు సాధించారని, 100% ఉత్తీర్ణత సాధించమన్నారు.

**12వ తరగతి ఫలితాలు..** యన్.హేమంత్ 483 మార్కులు సాధించి 96.6%తో అగ్రస్థానంలో నిలిచాడన్నారు. సుబోద్ చౌదరి 476 మార్కులు 95.2%, సాయి మంజునాథ్ రెడ్డి 476 మార్కులు 95.2%, జి.లహరి 476 మార్కులు 95.2%, వి.శ్రీముఖి 472 మార్కులు 94.4% సాధించారని తెలిపారు. మరో 12 మంది విద్యార్థులు 90% పైగా మార్కులు సాధించారని హర్షం వ్యక్తం చేస్తు, 100% ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. అద్భుత విజయాలకై ఎల్లవేళల కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, సహకారం అందిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విజేతలందరికి పుష్పగుచ్చాలని అందజేసి, భవిష్యత్‌లో మరిన్ని విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో పత్తాలేని అధికారులు

మొదటి పేజీ తరువాయి..

మూడు రోజుల పాటు వరుసగా సెలవులు రావడంతో ఆయా అవసరాలు తీర్చుకునే ప్రజలు మంగళవారం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లితే అధికారులు, సిబ్బంది కనిపించకుండా ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ఇదేమిటనీ పలువురిని అడిగితే ఎన్నికల విధుల్లో అలసిపోయిన వారు ఈ



రోజు ఆఫీస్‌కు రాలేదనే సమాధానం రావడంతో నిరాశతో వెనుదిరిగారు. ఎన్నికల్లో పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి జీతంతో పాటు అదనంగా అలవేన్స్ కూడా ప్రభుత్వం అందజేస్తుంది. కానీ ఎన్నికల విధులు నిర్వహిస్తే, మరుసటి రోజు విధులకు డుమ్మా కొట్టవచ్చని, వీరిని చూసి మిగితా వారు నేర్చుకోవచ్చు. కోనరావుపేట మండల కేంద్రంలో రెవెన్యూ ఆఫీస్, ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం అధికారులు,సిబ్బంది పత్తాలేకుండా పోయారు. పదకొండన్నర సమయం కావస్తున్న ఎంపీడీవో, ఎంపీవో, సూపరింటెండెంట్,సీనియర్,జూనియర్ అసిస్టెంట్‌లతో పాటు అటెండర్‌లు సైతం విధులకు హాజరు కాలేదు. కేవలం ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు మాత్రమే ఆఫీస్‌కు వచ్చారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, నయాబ్ తహసీల్దార్, ఆర్ఐలు, సీనీయర్,జూనియర్ అసిస్టెంట్‌లు, అటెండర్‌లు,కంప్యూటర్ ఆపరేటర్లు, రిజిస్ట్రేషన్ ఆపరేటర్ సైతం విధులకు డుమ్మా కొట్టారు. కేవలం గ్రామ సేవకులతో ఆఫీస్‌ను తీయించచారు. సర్టిపికేట్ల కోసం ఆయా గ్రామాల నుంచి వచ్చిన పలువురు పదకొండున్నరైనా అయినప్పటికి, ఒక్క అధికారి, సిబ్బంది రాకపోవడంతో పడిగాపులు పడి వెనుదిరిగారు. అధికారులు,సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులు నిర్వహించిన పట్టించుకునే వారే కరువయ్యారు. అదేవిధంగా పోలీస్ యంత్రాంగం సైతం ఎన్నికల విధుల్లో పాల్గొన్నారు. కానీ వారు సైతం



మంగళవారం సెలవు తీసుకుంటే శాంతి భద్రతల పరిస్థితి ఎలా ఉంటుందోనని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విధులకు రాకుండా ఉన్నవారి పై విచారణ జరిపపి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని మండల ప్రజలు కోరుతున్నారు.



# హుజూరాబాద్ వార్త



## కృషి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా స్వర్ణోత్సవాలు కేవికే సీనియర్ శాస్త్రవేత్త

జమ్మికుంట, ప్రభాత వార్త:

రోజు రోజుకు వ్యవసాయంలో వస్తున్న మార్పులు నూతన సాంకేతికలపై కేవికే లు రైతులకు అవగాహన కల్పిస్తూ రైతులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతున్నామని కేవికే సీనియర్ శాస్త్రవేత్త కె. వెంకటేశ్వర్ రావు అన్నారు. మంగళవారం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైన కేవికే స్వర్ణోత్సవాలు మూడు రోజుల పాటు 14,15,16 తేదిలలో కేవికే స్వర్ణోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కేవికే సీనియర్ శాస్త్రవేత్త కె. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ మొట్ట మొదటిగా కేవికే ను 1974 మార్చి 21వ తేదిన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో కర్టెన్ రైజర్ ప్రోగ్రాం ద్వారా పాండిచ్చేరిలో ఈ స్వర్ణోత్సవాలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రతి జిల్లాలోని రైతులు ఆర్థిక స్థిరత్వాన్ని ఏర్పరుచుకునే విధంగా వివిధ వ్యవసాయ అనుబంధ రంగాలతో స్వచ్ఛంధ సంస్థలతో కలిసి కేవికేలు పనిచేస్తూ రైతులకి, గ్రామీణ యువతి, యువకులకు వ్యవసాయంలో మార్పులని వివిధ సాంకేతికలపై అవగాహన కల్పిస్తూ స్వయం ఉపాధీ పొందే మార్గాలను సూచిస్తూ ముందుకు సాగుతున్నాయని అన్నారు. దేశ వ్యాప్తంగా మొత్తం 731 కేవికేలు పనిచేస్తున్నాయని, ప్రస్తుతం తెలంగాణలో ఉన్న 16 కేవికేలకు అదనంగా నూతనంగా ఏర్పడిన జిల్లాల్లో కూడా 15 కేవికేలను ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిని ఇచ్చిందని ప్రధాన శాస్త్రవేత్త డా.ఎన్.



వెంకటేశ్వర్ రావు తెలిపారు. రైతులకు పరిశోధన సంస్థల వారిధీగా ఉంటూ రైతుల బాగోగుల అర్థం చేసుకోని వారికోసం ప్రణాళికలు సిద్ధం చేసి రైతుల కోసం కేవికే లు అహర్నిశలు పనిచేస్తున్నాయని వివిధ సలహాల కోసం, సమాచారం కోసం రైతులు కేవికే ను సందర్శించాలని, వ్యవసాయంలో వచ్చే సమస్యలకు పరిష్కారం తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు, కేవికే శాస్త్రవేత్తలు, జమ్మికుంట ఎఫ్‌పిఓ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ పిహెచ్‌సిలో రక్తదాన శిబిరం

కమలాపూర్, ప్రభాత వార్త:

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరకాల బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరుణ్ ఆధ్వర్యంలో సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ నరేష్ సమక్షంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు రక్తదానం చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో మండలంలోని 12 మంది యువత పాల్గొని రక్త దానం చేశారు. రక్తదానం చేసిన వారికి పండ్లు, పండ్ల రసాలను పిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ నరేష్ అందజేశారు. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరుణ్ మాట్లాడుతూ... పరకాల బ్లడ్ బ్యాంక్ లో రక్త నిల్వలు లేని సందర్భంలో ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని, యువకులు రక్తదానం చేయడంలో ముందుండాలని డాక్టర్ వరుణ్ అన్నారు. ఈ



కార్యక్రమంలో సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ నరేష్, హెడ్ నర్సింగ్ ఆఫీసర్ జ్యోతి, ల్యాబ్ టెక్నిషియన్ చందు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిరి చందనను సన్మానించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాతవార్త.



గంగాధర మండలం సర్వారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పవర్‌లిఫ్టింగ్ గేమ్‌లో బంగారు పథకం సాధించిన తుడి సిరిచందనను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మంగళవారం సన్మానించారు. ఇటీవల జరిగిన హాంకాంగ్‌లో ఇంటర్‌నేషనల్ ఏషియన్ పవర్‌లిఫ్టింగ్ గేమ్‌లో 52 కేజీల విభాగం 325 కిలోలు లిఫ్టింగ్ చేసి మోదటి స్తానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించినట్లు తెలిపారు. ఈ సందర్బంగా కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు తో కలిసి సన్మానించారు. ఈకార్యక్రమంలో గంగాధర మండలం కాంగ్రేస్‌పార్టి మండలాధ్యక్షులు పురుమల్ల మనహర్,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చన్న ముద్దం రమేష్,మల్లారెడ్డి,తిరుపతిరెడ్డి,చిలువుల రమేష్,బా స్కర్,నా రాయణ, తిరుప తి,వార్డు సభ్యులు మహే ష్, ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి కృతజ్ఞతలు

మానకొండూర్, ప్రభాతవార్త :



జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు గెలుపుకోసం కృషిచేసిన కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలి పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ ఓటమి తప్పదన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరపడానికి దోహదపడ్డ ప్రతి కాంగ్రెస్ నేతకు రుణపడి ఉంటానన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలో 77.75శాతం పోలింగ్ నమోదయ్యిందన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు.

## సిద్దోగ వేడుకలలో పాల్గొన్న నాస్కాబ్ చైర్మన్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో మంగళవారం జరిగిన ఎల్లమ్మ సిద్దోగ వేడుకలలో నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. చైర్మన్ వెంట జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, బాల్‌రెడ్డి, వెంకటస్వామిగౌడ్, జంగంపల్లి శేఖర్‌గౌడ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ సిద్దోగ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి



గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో జరిగిన ఎల్లమ్మ సిద్గోగ వేడుకలలో మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు మంగళవారం పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో మూడు రోజుల పాటు జరిగిన సిద్గోగ వేడుకలలో మాజీ మంత్రి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి వెంట నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలోని శనిగరం, గూనిపర్తి సబ్ స్టేషన్ల కింద ఉన్న గ్రామాలలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు. మండలంలోని 33 కెవి శనిగరం ఫీడర్ (పెద్ద లైన్) లో చెట్లు కొట్టే ప్రోగ్రాం ఉందని కావున ఆ ఫీడర్ పరిధీలో గల మండలంలోని లక్ష్మిపురం, నేరెళ్ళ, శనిగరం, గోపాల్ పూర్, మాదన్నపేట, గూనిపర్తి, అంబాల, శ్రీరాములపల్లి గ్రామాలకు నేడు 7.30 గంటల నుండి 11.30 వరకు విద్యుత్ అంతరాయం కలగుతుందని, కావున రైతులు, విద్యుత్ వినియోగదారులు ఈ విషయంను గమనించి సహకరించాలని ఏఈ తెలిపారు.

## మైనర్ బాలికపై రేప్ కేసులో నిందితుడికి జైలు శిక్ష

కమలాపూర్, ప్రభాత వార్త:



మైనర్ బాలికపై రేప్ కేసు విషయంలో నిందితుడికి నాలుగు సంవత్సరాల జైలు శిక్ష, 4000 రూపాయల జరిమానాను హన్మకొండ ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ జడ్జీ అపర్ణ దేవి విధించిందని కమలాపూర్ సిఐ హరికృష్ణ తెలిపారు. కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి చెందిన ఎల్లబోయిన గణేష్‌కు మైనర్ బాలికపై రేప్ కేసులో ఎస్ఐ సందీప్, సిఐ సూర్యప్రకాష్ దర్యాప్తు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజమల్లారెడ్డి ఈ కేసును విధించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడడంతో తన వంతు పాత్ర పోషించిన కోర్టు కానిస్టేబుల్ అరుణ్ ని సిఐ హరికృష్ణ అభినందించారు. ఈ కేసులో బాధితురాలికి రూ. 50వేలు పరిహారం మంజూరు చేయించడం జరిగిందని సిఐ తెలిపారు.

# ఎన్నికల పత్రాల పరిశీలన

**-పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**





**రామగిరి-ప్రభాతవార్త :** లోక్ సభ ఎన్నికల పోలింగ్ సంబంధించిన పత్రాలను పక్కాగా పరిశీలించామని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూంలలో యంత్రాల తరలింపు ప్రక్రియ అనంతరం పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాతో కలిసి పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ఏజెంట్లతో పోలింగ్ సంబంధించిన పత్రాలను పరిశీలించారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ముగిసిన అనంతరం పటిష్ట బందోబస్తు నడుమ ఈవిఎం యంత్రాలను రిసెప్షన్ సెంటర్ లకు, అక్కడి నుండి స్ట్రాంగ్ రూంలకు తరలించామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ల వారిగా సమస్యాత్మకంగా పోలింగ్ కేంద్రాలు, గతం కంటే అధిక పోలింగ్ జరిగిన పోలింగ్ కేంద్రాల పత్రాలను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో జరిగిన పోలింగ్ సరళి వివరాలను రిటర్నింగ్ అధికారి వివరించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ జి వి శ్యామ్ ప్రసాద్, సహాయ ఎన్నికల అధికారి జే అరుణశ్రీ, దివాకర, వి హనుమానాయక్, బి గంగయ్య, చంద్రకళ సంబంధిత అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో మోడీ ప్రభంజనం

**- తారు మారు కానున్న అంచనాలు**

**- కాంగ్రెస్ శిబిరంలో కలకలం - కారు పార్టీలో కలవరం**

**- రాజకీయంగా హోరెత్తుతున్న భాజాపా గాలి**

**- విస్మయం చెందుతున్న పరిశీలక బృందాలు**





**గోదావరిఖని, ప్రభాతవార్త** పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలో నరేంద్ర మోడీ ప్రభంజనం కాంగ్రెస్, కారు పార్టీలలో రాజకీయ ప్రభంజనం సృష్టిస్తుంది. గెలుపు ధీమాలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఆశలను ఆవిరి చేసినట్లయింది. ముఖ్యంగా యువకులు అత్యధిక శాతం మంది బహిరంగంగా నరేంద్ర మోడీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసినట్లు చెప్పుతున్న ప్రచారం ఇరు పార్టీలకు గొంతులో వెలక్కాయ పడ్డట్లు కనిపిస్తుంది. అయితే బిజెపి పార్టీకి యువకులు మాత్రమే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో కూడా అసలు పోటీలో ఉన్న అభ్యర్థి గురించి ఏ మాత్రం ఆలోచించడం లేదు. అదే మంటే మాకు నరేంద్ర మోడీ నాయకత్వంను కోరుతున్నాం... మాకు స్థానికంగా ఎవరు ఉన్నది మాకు సంబంధం లేదు. మాకు మోడీ కావాలి ఇదొక్కటే సూటి సమాధానం. ఈ నెల 13వ తేదీన ఎన్నికలలో అనూహ్యమైన విధంగా భాజాపా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గాలి వీచింది. అప్పటి వరకు పెద్దపల్లి పార్లమెంట్ తనదైన శైలిలో పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తమ గెలుపును ఎవరూ ఆపలేరని లెక్కలు వేస్తున్న పార్టీలో కలవరం లేపుతుంది. ఇక అప్పటి వరకు అంతంత మాత్రంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బస్సు యాత్రలో భాగంగా గోదావరిఖని, మంచిర్యాల పట్టణాలలో నిర్వహించిన రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌ల ఫలితంగా బిఆర్ఎస్ పార్టీకి ఊపిరి పోసుకున్నట్లయ్యింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ అయిదు నెలల కాలంలో ఖచ్చితంగా అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీల అమలు ఎక్కడ అని కెసిఆర్ ప్రశ్నించారు. దాంతో బిఆర్ఎస్ పార్టీకి విపరీతంగా గ్రాఫ్ పెరిగింది. ఇందులో ప్రధానంగా రైతులకు మాఫీ చేస్తామన్న రుణ మాఫీని కెసిఆర్ తెరపైకి తేవడంతో రైతాంగ సమస్యలు ఒక్కసారిగా బిఆర్ఎస్ పార్టీకి ఆరోపణ అస్త్రాలను ఒక ఒక్కొక్కటిగా కాంగ్రెస్ పార్టీ శిబిరంపైకి వదలడంతో కాంగ్రెస్ పార్టీ నోరు వెల్లబెట్టడం ఇక కెసిఆర్ ప్రారంభించిన బస్సు యాత్ర ఊహించని విధంగా ప్రజలలో సక్సెస్ అయింది. దరిమిలా ముఖ్యంగా పెద్దపల్లిలోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి గెలుపుపై ఆశలు మరింత చిగురించాయి. ఎన్నికల శిబిరాన్ని మరింత దూకుడు పెంచడం ద్వారా ఎన్నికల వాతావరణం మారిందని చెప్పవచ్చు. అప్పటి నుంచి బిఆర్ఎస్‌పార్టీ ప్రచారం మరో రేంజ్‌లో నడిచింది. ఇలా ఆశలు పెరిగిన బిఆర్ఎస్ పార్టీ శిబిరంలో కొంత వరకు బిజెపికి చివరి నిమిషంలో పెరిగిన గ్రాఫ్ కొంత వరకు ఆందోళన కలిగిస్తుందని చెప్పవచ్చు. ఇక అలాగే కాంగ్రెస్ పార్టీలో అయితే ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారని, అది కూడా కేవలం నాలుగైదు నెలల క్రితం జరిగిన ఎన్నికల ఫలితాలని పెద్దపల్లి పార్లమెంట్‌లో గెలవడం అంటే నల్లేరుపై నడక అని చాలా తేలికగా తీసుకున్నారు. కానీ ఈ రోజు బిజెపికి వచ్చిన గాలిని చూసి ఏమి చేయాలో ఈ అర్థం కాని పరిస్థితిలో ఉన్నట్లు కనిపిస్తుంది. బిజెపి నరేంద్ర మోడీ పాలనపై వచ్చిన సానుకూల స్పందన సునామి లాగా కనిపిస్తుంది. ఏది ఏమైనప్పటికీ జూన్ నెల నాల్గవ తేదీన ఈవిఎం తెరిచిన తరువాత ఫలితాలను అంచనాలు వేయడం సాధ్యమవుతుందని పలువురు రాజకీయ సీనియర్ నాయకులు, పరిశీలకులు భావిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో విఫలమైంది

**- పెద్దపల్లిలో బిఆర్ఎస్ విజయం సాధిస్తుంది**

**- సింగరేణి సంస్థను కాపాడుకుందాం - కార్మికుల సమస్యల సాధనకు పోరాటం**

**- విలేకరుల సమావేశంలో రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల వెల్లడి**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రజా పాలన అందించడంలో పూర్తిగా విఫలం అయ్యిందని, అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలు ఒక్కటి కూడా అమలులోకి రాలేదని రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆరోపిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ అబద్ధాల హామీలను ప్రజలు తెలుసుకున్నారని, తగిన గుణపాఠం ప్రజలు చెబుతారని ఆయన అన్నారు. మంగళవారం నాడు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపం భయట పడిందని, రైతాంగం ఈ రోజు మళ్ళీ మా నాయకుడు కెసిఆర్ కావాలని ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. సంస్థను ప్రైవేట్ పరం కాకుండా నిలుపుకోవడంతోపాటు కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన తెలిపారు. కార్మికులకు ఆర్థికంగా నష్టపరిచే ఆదాయ పన్ను మినహాయింపు కోసం లేదా ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సింగరేణిలో ఉన్న వేలాది మంది కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆయన అన్నారు. కార్మికుల్లో నెలకొన్న సమస్యల సాధన కోసం పోరాటాలకు రూపకల్పన చేస్తామని ఆయన ప్రకటన చేశారు. బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలో విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓటు బ్యాంక్ పెరుగుతుంది కానీ వేరే ఇతర పార్టీలకు పోదని ఆయన చెప్పారు. బిజెపి నరేంద్ర మోడీ పాలనపై ప్రజల్లో విశ్వాసం పెరిగి ఓట్ల సంఖ్య పెరిగిన మాట వస్తావమేనని, అయితే ఆ ఓట్లంతా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఓట్లని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఓటర్లు ఎవరూ కూడా బిజెపికి ఓటు వేయలేదని ఆయన అభిప్రాయ పడ్డారు. గత కొంత కాలంగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఈ ఎన్నికల నేపథ్యంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పని చేశారని, వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. రానున్న కాలంలో బిఆర్ ఎస్ పార్టీ విజయం కోసం ప్రజలతో కలిసి విజయం సాధించడానికి అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు పిటి. స్వామి, గోపు అయిలయ్య, మురళీధర్ రావు తదితరులున్నారు.

# ఓసిపి 3ని సందర్శించిన డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఓసిపి 3ని సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎన్‌వికె శ్రీనివాస్ మంగళవారం సందర్శించారు. ముందుగా ఓసిపి 3లో గుత్తేదారు పనులు నిర్వహిస్తున్న ఆర్‌విఆర్ కంపెనీకి కేటాయించిన ఓవర్ బర్డెన్ పనులను పరిశీలించి, ఓబి ఉత్పత్తి మెరుగుదలకు చేపట్టాల్సిన విషయాలపై అధికారులతో చర్చించారు. గుత్తేదారుతో చర్చించి తగు సూచనలు చేశారు. అదే క్రమంలో వర్షాకాలం దగ్గర పడుతున్న క్రమంలో రాబోయే రోజుల్లో ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా ఏర్పాట్లు చేయాలని, అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేశారని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వారి వెంట ఏరియా జిఎం ఎల్‌వి. సూర్యనారాయణ, గని మెనేజర్ రమేష్, సర్వే అధికారి నర్సింగ రావు తదితరులున్నారు.

# పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 67.87శాతం పోలింగ్ నమోదు

**- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మే 13న సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికల్లో పెద్దపల్లి పార ్లమెంట్ పరిధిలో 67.87శాతం పోలింగ్ నమోదు అయినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2లక్షల 57వేల 192 మంది ఓటర్లు ఉండగా, పోలింగ నందు ఒక లక్షా 83వేల 482 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 71.34శాతం ఓటింగ్ నమోదు అయ్యిందని తెలిపారు. అలాగే రామగుండం అసెంబ్లీ పరిధిలో 2లక్షల 19వేల 723 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 35వేల 330 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 61.59 శాతం పోలింగ్ నమోదు అయ్యిందని తెలిపారు. మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 2లక్షల 39వేల 669 మంది ఓటర్లు ఉండగా, పోలింగ్ నందు ఒక లక్షా 67వేల 750 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని 69.98శాతం పోలింగ్ నమోదు అయిందని తెలిపారు. అదేవిధంగా ధర్మపురిలో 73.34శాతం, చెన్నూరులో 68.53శాతం, బెల్లంపల్లిలో 70.96శాతం, మంచిర్యాలలో 60.84శాతం పోలింగ్ నమోదు అయ్యినట్లు వివరించారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 15లక్షల 96వేల 430 మంది ఓటర్లు ఉండగా, సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికల్లో పోలింగ్‌లో 10లక్షల 83వేల 453 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, 67.87శాతం ఓటింగ్ నమోదు అయిందని పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సింగరేణి డైరెక్టర్ సమీక్ష

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో మంగళవారం పర్సనల్ అధికారులతో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎన్‌వికె శ్రీనివాస్, ఏరియా జిఎం ఎల్‌వి. సూర్యనారాయణతో కలిసి సమీక్షించారు. ఏరియాకు సంబంధించిన ఉద్యోగుల సమాచారం డిజిటలైజేషన్ కూలంకషంగా చర్చించారు. ఉద్యోగుల సమాచారం డిజిటలైజేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని డైరెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, మెనేజర్ ఐటి నారాయణ తదితరులున్నారు.



# బీజేపీ కార్యకర్త మల్లేశ్‌పై దాడిని ఖండించిన బండి సంజయ్

**- గాయపడ్డ మల్లేశ్‌ను పరామర్శించిన బండి**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కథలాపూర్ మండలంలోని చింతకుంటలో బీఆర్ఎస్ మూకల దాడిలో గాయపడి కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్లేశ్‌ను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అసలేం జరిగిందని మల్లేశ్, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వాళ్లు చెప్పిన వివరాల ప్రకారం.. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజైన సోమవారం బీఆర్ఎస్ మండల జడ్పీటీసీ బూమయ్య సహా 50 మంది బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా బీఆర్ఎస్‌కు ఓటేయాలని ప్రచారం చేస్తూ.. పెద్ద ఎత్తున జనాన్ని వాహనాల్లోకి తీసుకెళుతుండగా మల్లేశ్ ఎదురుపడ్డారు. దీంతో ఆగ్రహించిన బీఆర్ఎస్ మూకలు మల్లేశ్‌ను వాహనంతో గుద్దడంతోపాటు అతను కింద పడగానే దాదాపు 50 నుండి 60 మంది కార్యకర్తలు మూకుమ్మడిగా మల్లేశ్‌పై పిడిగుద్దులతో దాడి చేశారు. కొందరు రాళ్లను చేతిలో పట్టుకుని నడుం భాగంలో విచక్షణా రహితంగా కొట్టి చంపేందుకు యత్నించారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ శ్రేణులు అక్కడికి రావడంతో బీఆర్ఎస్ నేతలు వెళ్లిపోయారు. వెంటనే బీజేపీ నేతలు మల్లేశ్‌ను కరీంనగర్ ఆసుపత్రిలో చేర్చారు. తీవ్రంగా గాయాలపాలైన మల్లేశ్ మరికొద్ది రోజులు ఆసుపత్రిలోనే చికిత్స పొందాల్సి ఉందని డాక్టర్లు తెలిపారు. మంగళవారం ఈ నేపథ్యంలో బండి సంజయ్ కరీంనగర్ ఆసుపత్రి నుండే నేరుగా స్థానిక పోలీసులకి ఫోన్ చేసి దాడి చేసిన జడ్పీటీసీ భూమయ్య సహా దుండుగలను తక్షణమే అరెస్ట్ చేయాలని తెలిపినట్లు సంజయ్ చెప్పరు.. అనంతరం మల్లేశ్‌తో నువ్వేం బాధపడకు, నేను నీకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. బీజేపీ పార్టీ మొత్తం నీ వెనుక ఉందన్నారు.. నీపై దాడి చేసిన వాళ్లన చట్టపరంగా అరెస్ట్ చేయించి జైలుకు పంపిద్దాం అంటూ సంజయ్ భరోసా ఇచ్చారు.

# కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతున్న బండి సంజయ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** గత నెల రోజులుగా బిజి బిజీగా ఎన్నికల ప్రచారంలో గడిపిన కరీంనగర్, ఎంపీ, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్, ప్రస్తుతం కుటుంబ సభ్యులతో సరదాగ గడుపుతున్నారు.. మంగళవారం కరీంనగర్ విధుల్లో బండి సంజయ్ ఆయన అల్లుడితో బండిపై ప్రయాణించారు.. ఐస్ క్రీం పార్లర్స్‌లో ఆయన అల్లుడు శ్రీనిక్‌తో బండి సంజయ్ కనిపించారు.. బండి పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాస్త రిలాక్స్ అవుతున్నట్లు తెలుస్తోంది.. పార్లమెంట్‌కు తిరిగి వెళ్తానని భరోసా ఆయనలో కనిపిస్తుందనీ సమాచారం.





# పార్లమెంటు ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది

**- కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు 20-20 మ్యాచ్‌ల ఉన్నాయని కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు అన్నారు.. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.. ఈ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ ఎన్ని డ్రామాలు చేసిన విజయం కాంగ్రెస్ పార్టీదే అని ధీమా వ్యక్తం చేశారు.. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు, నాయకులు, కార్యకర్తలు, ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకొని పనిచేయడం జరిగిందన్నారు.. నాకు టికెట్ కేటాయించే సమయానికి సమయం చాలా తక్కువగా ఉండే, 15 రోజులలో రోడ్ షోల ద్వారా కార్నర్, మీటింగ్‌ల ద్వారా సుమారు 15 లక్షల మందిని కలవడం జరిగిందన్నారు.. హుజురాబాద్, సిరిసిల్లలలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనం జాతర సభలు విజయవంతం అయినప్పటికీని, కరీంనగర్‌లో చేపట్టిన జన జాతర సభకు ప్రకతి అనుకూలించక ముఖ్యమంత్రి రాలేకపోవడం జరిగిందన్నారు.. 70 వేల మందితో చరిత్రలో నిలిచిపోయే విధంగా కరీంనగర్‌లో రోడ్ షో చేపట్టమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుక వెళ్లడంలో సక్సెస్ అయ్యామన్నారు... నాకు ఓటు వేసని ఓటర్ మహాశయులకు, పార్టీ క్యాడర్‌కు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు. ప్రెస్ మీట్‌లో కాంగ్రెస్ నాయకులు కోడూరు సత్యనారాయణ గౌడ్, వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, నడిపెల్లి అశోక్ రావు, నరసింగరావు, శ్రావణ్ నాయక్, దిండిగాల మధు, చింతల కిషన్, భాస్కర్ నాయక్, కుంభాల రాజ్ కుమార్, ఎస్.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీలలో ప్రారంభం కానున్న వాణిజ్య పెట్రోల్ బంకులు

***ఇల్లంతకుంట, మే 14, ప్రభాతవార్త :***

ఇల్లంతకుంట గాలిపెల్లి పాక్స్ పరిధిలోని కన్స్యూమర్ పెట్రోల్ బంకులు ఇక వాణిజ్య పెట్రోల్ బంకులుగా మారనున్నాయి. ఈ మేరకు పనులు ఆయా గ్రామ సొసైటీ కేంద్రాల్లో దాదాపుగా పూర్తి కావచ్చాయి. గడచిన నెలలోనే పనులు పూర్తి కవాలసి ఉండగా ఆలస్యం వల్ల ఈ నెల చివరలో పెట్రోల్ పంపులు ప్రారంభం కానున్నాయి. ఇప్పటివరకు ఈ సొసైటీలలో కన్స్యూమర్ పెట్రోల్ బంకులు ఉండేవి. ఇవి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే పని చేసేవి. కొంతకాలం వరకు పని చేసిన తర్వాత ఈ పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. పెట్రోల్ కంపెనీ వారు సబ్సిడీ ఇవ్వకపోవడం వల్ల సొసైటీలకు నష్టాలు వచ్చి పెట్రోల్ బంకులు బంద్ చేశామని ఆయా సొసైటీల పాలకవర్గం తెలిపింది. కాగా ఇటీవల మండలంలోని ఇల్లంతకుంట గాలిపెల్లి సొసైటీల కన్స్యూమర్ పెట్రోలన బంకులను వాణిజ్య పెట్రోల్ బంకులుగా మారాయి. దీంతో సొసైటీల పరిధిలోని ఈ పెట్రోల్ బంకులు 24 గంటలు సేవలు అందించనున్నాయి. ఇల్లంతకుంట గాలి పెల్లి సొసైటీల పెట్రోల్ బంకులకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీ వారు పెట్రోల్ డీజిల్ అయిల్ సరఫరా చేయనున్నారు పెట్రోల్ బంకులకు కావలసిన అధునాతన సదుపాయాల నిర్మాణాలు దాదాపు పూర్తికావచ్చాయి. ఫొటో క్యాబిన్ ఎలక్ట్రికల్ రూమ్ టాయిలెట్స్ జనరేటర్ల నిర్మాణ సదుపాయాలన్నీ కూడా పూర్తి కావచ్చాయి. ఇల్లంతకుంట పాక్స్ చైర్మన్‌గా అన్నాడి అనంతరెడ్డి సెక్రటరీగా ఎన్ మల్లేశంలు వ్యవహరిస్తున్నారు. తమ సొసైటీ పరిధిలో ఉన్న పెట్రోల్ బంకుల పెట్రోల్, డీజిల్ ఆయిల్ మండల ప్రజలు వినియోగించుకోవాలని ఇల్లంతకుంట గాలిపెల్లి పాక్స్ చైర్మన్లు తిరుపతిరెడ్డి అనంతరెడ్డిలు కోరుతున్నారు. గాలిపెల్లి సొసైటీ పరిధిలోని పెట్రోల్ బంక్ ప్రారంభమైతే దాని పరిధిలోని తాళ్లపెల్లి గాలిపెల్లి జవారిపేట నర్సక్కపేట వంతడుపుల గ్రామ ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. ఇక ఇల్లంతకుంట సొసైటీ పరిధిలోని పెట్రోల్ బంక్ ప్రారంభమైతే ఇల్లంతకఉంట అనంతారం తిప్పాపురం జంగారెడ్డిపల్లి గ్రామాల ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉంటుంది.



# కరీంనగర్ వార్త

## ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతరం నిఘా

మొదటి పేజి తరువాయి..






**కరీంనగర్,ప్రభాతవార్త:** ఈవీఎంల స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత కోసం నిరంతరం గట్టి నిఘా ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తికాగానే కరీంనగర్, చొప్పదండి, మానకొండూర్, హుజురాబాద్, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు సంబధించిన ఈవీఎంలు కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాలకు సోమవారం అర్ధరాత్రి వరకు చేరుకున్నాయి. పటిష్టమైన భద్రత మధ్య ప్రత్యేక వాహనాల్లో అధికారులు వీఎంలను తరలించారు. మంగళవారం ఉదయం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. స్ట్రాంగ్ రూముల్లో ఈవీఎంలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా పరిశీలించారు. ఈవీఎంలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలను వేరు వేరు స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. రూమ్‌లకు సిబ్బంది తాళాలు వేసి సిల్ వేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈవీఎంల స్ట్రాంగ్ రూముల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అదేవిధంగా నిరంతరం నిఘా ఉండేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవోలు కే.మహేశ్వర్, రమేష్ బాబు, రామ్మూర్తి, ఏసీపీలు సతీష్ బాబు, శ్రీనివాస్ జీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు బాస సత్యనారాయణ రావు, సత్తినేని శ్రీనివాస్, మడుపు మోహన్, ఎస్కే సిరాజ్ హుస్సేన్, బండ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం పలికిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న

**పెద్దపల్లి, ప్రభాతవార్త** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మంథని పర్యటనలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అయ్యప్ప గుడి వద్ద ఆయకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మంగళవారం ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ మాజీ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, సీనియర్ న్యాయవాది ఉప్పు రాజ్, బండారి సునీల్, కలవేణ మహేందర్ తదితరులున్నారు.



# పనులు జరగాలనే ఆలోచనలతో ఊరుకున్నాం

**పాలకుర్తి, ప్రభాత వార్త:**



పనులు జరగాలనే ఆలోచనతో ఇన్ని రోజులు దాదాపు ఎనిమిది నెలల నుండి కాంట్రాక్ట్ కార్మికుల విషయంలో కలగజేసుకోలేదని, ఇక కార్మికుల పక్షాన పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందని కేశోరాం సిమెంట్ కర్మాగారం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి కాంట్రాక్ట్ కార్మికులకు స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం ఆయన తన యూనియన్ అనుచరులతో కలిసి కంపెనీ మెయిన్ గేటు ముందు బైఠాయించారు. దాదాపు సంవత్సరం గడుస్తున్నా ఇంత వరకు కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లు ఒక కొలిక్కి రాలేదని ఆరోపించారు. గతంలోనే తాము ఎన్నికల విషయంలో డిమాండ్ లేవనెత్తుదామనుకున్నప్పటికి కార్మికులకు అయ్యే పనులకు అడ్డు తగులుతున్నారనే ఆరోపణలు చేస్తారనే ఉద్దేశ్యంతో తాము ఊరుకున్నామని ఆయన అన్నారు. ఒక్కో పనికి ఒక్కో రేట్ ఫిక్స్ చేసి వసూళ్ళకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. మాకంటే మీకే ఈ విషయంలో ఎక్కువ తెలుసునని ఆయన కార్మికులను ఉద్దేశించి అన్నారు. మీ అందరికి ఎన్నికలు కావాలనే ఆలోచన మనసులో ఉన్నప్పటికి భయపడి అనలేకపోతున్నారని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మిగిలిపోయిన డిమాండ్లను వెంటనే పరిష్కరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నా సమాచారాన్ని అందుకున్న కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సంఘం రెడ్డి గోవింద రావు హుటాహుటినా కంపెనీకి చేరుకోని మనోహర్ రెడ్డితో చర్చించారు. వచ్చేనెల 10 వ తారీఖు లోపల కాంట్రాక్ట్ కార్మిక సంఘానికి ఎన్నికలు నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈలోపు ఎన్నికలకు సంబంధించిన విధివిధానాలపైన అనుమతులు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ ధర్నా కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దాడి మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరిషవేణి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, సీనియర్ కాంట్రాక్ట్ కార్మికుడు నగునూరి రమేష్ తో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరయ్యారు.

# అలుపెరుగని సంకల్పంతో అభివృద్ధి సేవలకు శ్రీకారం

## - ఉయ్యాల సుకుమార్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు
## - యువతకు ఆదర్శంగా నిలుస్తున్న సుమన్ యూత్ సభ్యులు

**మల్లాపూర్, ప్రభాతవార్త:**





అలుపెరుగని సంకల్పంతో..అభివృద్ధి సేవలకు శ్రీకారం చుట్టారు సుమన్ యూత్ సభ్యులు.. పలువురి మన్ననలతో పాటు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. నేటి జీవన శైలిలో ఒక పక్కాన యువత చెడు అలవాట్లకు బానిసై పతనమవుతున్న సమయంలో మేము అలా కాదు వాటికి భిన్నంగా సమాజ సేవ చేయడమే మా లక్ష్యమని ముందుకు అడుగులు వేస్తున్నారు సుమన్ యూత్ సభ్యులు. మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన సుమన్ యూత్ సభ్యులు అనేక సేవా కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వివరాలలోకి వెళ్తే... ఉయ్యాల సుకుమార్ 2018లో ప్రమాదవశాత్తు హెల్మెట్ లేకుండా మరణించడంతో సుకుమార్ పేరునా ఉయ్యాల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సుకుమార్ చనిపోయినప్పటి నుండి ట్రస్ట్ ఏర్పాటు చేసి 150 పైగా హెల్మెట్‌లు ఉచితంగా అందించారు. ఎండ తాకిడికి గురికాకుండా ఉండేందుకు వానలకు తడవకుండా ఉండేందుకు గ్రామాలలో ప్రయాణీకుల సౌకర్యార్థం ఉయ్యాల సుకుమార్ పేరునా మినీ బస్టాండ్‌లు ఏర్పాటు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. అంతేకాదు బస్టాండ్ ఏర్పాటు చేయడంతో పాటు కూర్చోవడానికి వృద్ధులకు బెంచీలు ఏర్పాటు చేయడం విశేషం. బస్టాండ్‌లను ఏర్పాటు చేయడంతో పాటు చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడంలో ముందున్నారు. పుట్టిన రోజులు జరిగిన పెళ్లి రోజులు జరిగినా రక్తాదానాలు చేయించడంతో పాటు ఆపదలో మేము ఉన్నామని అంటూ అత్యవసరంగా చికిత్స పొందుతున్న వారికి పిలిచిన వెంటనే రక్తం ఇవ్వడంలో అపద్భాంవులుగా తోడుంటున్నారు. అత్యవసర సమయంలో ఎటుతోచని పరిస్థితులలో రక్తం అందక నిరుపేద వాళ్ళు తల్లడిల్లుతుంటే మేము సైతం ఉన్నామంటూ ఆపదలో ఉచితంగా రక్తదానం చేసి ఎందరికో ప్రాణవాయువుగా నిలుస్తున్నారు. సభ్యులందరి సహాకారంతో ఉయ్యాల సుకుమార్ సహాయ సహకారాలతో ముందుందు ఎన్నో మరెన్నో సేవలందిస్తామని అంటున్నారు. నిరుపేదలుగా జీవిస్తూ పూట గడవని వారికి నిత్యవసర సరుకులు అందించడంలో కూడా శబాష్ అనిపించుకుంటున్నారు. గూడు లేని వారిని గుర్తించి ఆకలితో అలమటిస్తున్న వారికి నిత్యవసర సరుకులు కొనుగోలు చేసి వారి ఆకలి దప్పులను తీర్చడంతో ఉన్న సంతృప్తి దేనిలో ఉండదని యూత్ సభ్యులు తెలుపడంతో ప్రజలకు ఆకర్షితులు అవుతుండడం విశేషం. అలాగే వికలాంగులకు మూడు చక్రాల బ్యాటరి సైకిళ్ళను అందించడం గమనార్హం. అలాగే ఉచిత రక్త నిర్ధారణ పరీక్షలు చేయించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. మా యూత్ సభ్యులైన బొల్లం రఘు, చింతల రాజశేఖర్, బొల్లం రాజు, గుండా నరేష్ వారి సహాకారంతో పాటు వారి ఆలోచనలతో మరెన్నొ సహాయ సహాకారాలు అందిస్తామని సుమన్ యూత్ సభ్యులు తెలుపుతున్నారు.

మున్ముందు మరెన్నో సేవలు అందిస్తాం: వ్యవస్థాపకులు గొడిసెల సృజన్

మున్నందు మరెన్నో సేవలు అందిస్తాము. ప్రజలకు ఉపయోగపడేందుకు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతాము. మరిన్ని సేవలను అందించి యువతకు ఆదర్శంగా నిలుస్తాము. యువత తలుచుకుంటే మంచితో పాటు మరెన్నో సేవలు అందించవచ్చునని మా ట్రస్ట్ ద్వారా తెలియజేస్తాము.

అందరి సహాయ సహాకారాలతో మరెన్నో చేయచ్చు : బొల్లం రఘు

అందరి సహాయ సహకారాలతో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయచ్చు. సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్న మా యూత్ సభ్యులకు తోడ్పాటుతో పాటు సహాయ సహకారాలు అందించేందుకు సహాయం చేసే చేతులు ముందుకు రావాలి. వారు కూడా మా సేవా కార్యక్రమాలలో భాగస్థులు కావాలి. సేవలు చేసుందుకు మేము సైతం ముందుంటాము.



# మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# కొత్త చట్టాలపై కక్షిదారులు అవగాహన పెంచుకోవాలి

## - మెజిస్ట్రేట్ కె. పావని

**మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:**



కొత్త చట్టాలపై కక్షిదారులు అవగాహన పెంచుకోవాలని మెజిస్ట్రేట్ కే. పావని అన్నారు. మంగళవారం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథిగా మెజిస్ట్రేట్ కే. పావని హాజరయ్యారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ కే. పావని మాట్లాడుతూ కొత్త చట్టాలపై కక్షిదారులు అవగాహన పెంచుకోవాలని వారికి న్యాయవాదుల సూచనలు సలహాలు ఇవ్వాలని తెలిపారు. కోర్టులో పెండింగ్ ఉన్న కేసులను రాజీ కుదుర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎలుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాధవి, న్యాయవాదులు మగ్గిడి వెంకటనర్సయ్య, కోటగిరి వెంకటస్వామి, హాఫీజ్, శెట్టి రాజు, నర్సయ్య, జెడి. సుధాకర్, భూషణ్, రాజారెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, అశోక్, కక్షిదారులు పాల్గొన్నారు.

# నృసింహాలయంలో రుద్రాభిషేకం

**ధర్మపురి,ప్రభాతవార్త :**



నృసింహా నవరాత్రోత్సవాల్లో భాగంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో మంగళవారం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు వేద పండితులు స్వామివారికి పురుష సూక్తం, శ్రీ సూక్తం, సహస్రనామాచర్చన, పంచోపనిషత్‌లతో అభిషేకం తదితర పూజ కార్యక్రమం నిర్వహించారు. అలాగే కలశ స్థాపన, హోమం, తులసి అర్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై లాఠీ చార్జీ చేయించిన ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలి

## పిఆర్టీయు డిమాండ్

జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త :



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్లో సజావుగా పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు,ఎన్నికల నిబంధనల ప్రకారం తమకు రావాల్సిన 5 రోజుల భత్యం ఇవ్వాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి అయిన స్థానిక ఆర్డీవో గారిని కోరడం జరిగింది.అలాగే సిద్దిపేట,గజ్వేల్ తదితర ప్రాంతాల్లో 5 రోజులు చెల్లించిన విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతిగా రెమ్యునరేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న ఉపాధ్యాయులపై అసహనంతో పోలీసులతో లాఠీచార్జీ చేయించడాన్ని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ యూనియన్ జగిత్యాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,ఆనంద్‌రావులు తీవ్రంగా ఖండించారు.న్యాయంగా తమకు రావాల్సిన వేతన భత్యాలకు ఇవ్వాలని అడిగిన వారిపై పోలీసులతో బలప్రయోగం చేయడం అత్యంత దారుణం అని పత్రిక ప్రకటన విడుదల చేసారు.ఉపాధ్యాయులు ఎన్నికల విధుల పట్ల ఎంతో అంకిత భావంతో పనిచేస్తారని పొడిగిన అధికారులే,పనులు ముగించుకున్నాక సరియైన రెమ్యునేషన్ ఇవ్వకుండా పోలీసులతో లాఠీచార్జీ చేయడం అత్యంత బాధకరం అని నిబంధనల ప్రకారం 5 రోజుల రెమ్యునరేషన్ చెల్లించకుండా ఈ ఘటనకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజు పత్రిక ప్రకటన ద్వారా కోరారు.అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రకమైన రెమ్యునరేషన్ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

# ఓటింగ్ శాతంలో వెల్గటూర్ అత్యధికం

## ధర్మపురి మండలంలో అత్యల్పం

ధర్మపురి,(ప్రభాతవార్త :

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈనెల 13న పోలింగ్ నిర్వహించగా,ధర్మపురి నియోజకవర్గం పరిధిలోని 7 మండలాలకు సంబంధించి పోలింగ్ శాతం విషయంలో వెల్గటూర్ మండలంలో అత్యధికంగా 75.71 శాతం నమోదు కాగా,ధర్మపురి మండలంలో అత్యల్పంగా 69.18 శాతం నమోదైంది.ధర్మపురి నియోజకవర్గంలో 269 పోలింగ్ స్టేషన్‌లో మొత్తం 2,30,786 ఓట్లు ఉండగా,వీటిలో పురుషులు,1,12,442,మహిళలు 1,18,338 ట్రాన్స్ జెండర్స్ 6 గురు ఉన్నారు.కాగా వీరిలో పురుషులు 78,904,మహిళలు 90,367,ట్రాన్స్ జెండర్స్ ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోగా మొత్తంగా 1,69,272 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అలాగే బుగ్గారం మండలంలో 72.66 శాతం పోలింగ్ నమోదు కాగా,ధర్మారం మండలంలో 73.80 శాతం,ఎండపల్లి మండలంలో 74.58 శాతం,గొల్లపల్లి మండలంలో 75.06 శాతం,పెగడపల్లి మండలంలో 73.86 శాతం నమోదైంది.పురుషుల కంటే మహిళలే అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.నియోజకవర్గంలో 73.35 శాతం పోలింగ్ నమోదైంది.కాగా పోలింగ్ పూర్తి అయ్యాకా మూడు పార్టీలకు చెందిన అభ్యర్థులు,నాయకులు తమ పార్టీకే అధికంగా ఓట్లు పోలైనట్లు ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# గల్ఫ్ బాధితులను ఆదుకుంటాం

## ప్రభుత్వ విప్

భీమారం,(ప్రభాతవార్త :

భీమారం మండలం మోత్కురావుపేట గ్రామానికి చెందిన భూమల్ల గణేష్ దుబాయిలోని అలెన్ ఏరియాలో ప్రమాదవశాత్తు మ్యాన్ హోల్లో పడి మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఘటనకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుంటాం అని తెలియజేయడం జరిగింది.

# మోరపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు గడ్డి కట్టల దగ్ధం

జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త :



రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించింది.గ్రామానికి చెందిన బేతి రామ్మోహన్‌రెడ్డికి చెందిన పశువుల కొట్టాంలో జరిగిన ప్రమాదంలో 600 గడ్డి కట్టలు కాలిపోయాయి.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి మంటలను అదుపులోకి తెచ్చారు.దాదాపు లక్ష రూపాయలు విలువ చేసే గడ్డి కట్టలు అగ్నికి ఆహుతి అయ్యిందని బాధితుడు తెలిపారు.ఫైర్ సిబ్బంది ఇంచార్జీ ఫైర్ ఆఫీసర్ జి.మధు,లీడింగ్ ఫైర్ మాన్ జి.రవీందర్,డ్రైవర్ ఆపరేటర్ ఎ.మల్లేశం,ఫైర్ మాన్లు బి.శ్రీనివాస్,కె.మహర్షి,జి.శ్రీనివాస్‌లు సమయస్ఫూర్తితో వ్యవహరించి మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా నియంత్రించారు.దీంతో భారీ ప్రమాదమే తప్పింది.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు సృజన్ రావు రోడ్డు ప్రమాదంలో మరణించగా కుటుంబ సభ్యులను జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పి వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు.

# అదుపుతప్పి చెట్టుకు ఢీకొన్న కారు

## పలువురి పరామర్శ

మేడిపల్లి, (ప్రభాతవార్త

మేడిపల్లి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు దొనకంటి వేణుగోపాల్‌రావు అల్లుడు సృజన్‌కుమార్ ('45) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాల ప్రకారం సృజన్‌కుమార్ కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ గ్రామం నుండి తన స్వగ్రామం మేడిపల్లికి ఉదయం 3.30గంటల ప్రాంతంలో వస్తుండగా, మేడిపల్లి కెనాల్ మూలమలుపు వద్ద చెట్టుకు ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలైన సృజన్‌కుమార్‌ను జగిత్యాలలోని ఆరోగ్య ఆస్పత్రికి తరలించి చికిత్స నందించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు బోయినిపల్లి సత్యనారాయణ, మండలాధ్యక్షుడు కొంతం రాజులు పరామర్శించారు. మృతుని భార్య ఎన్నమనేని ప్రణవిరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై శ్యామ్‌రాజ్ తెలిపారు.



# జగిత్యాల వార్త

# సంస్కృతి సేవా సమితి నాయకుని రక్తదానం

కోరుట్ల, (ప్రభాతవార్త



పట్టణంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళలకు అత్యవసరంగా ఓ–పాజిటివ్ రక్తం అవసరమైంది. విషయం తెలిసిన సంస్కృతి సేవా సమితి సలహాదారు ఎండి.అమేర్ సేవా సమితి కోశాధికారి చాడ శివవర్ధన్‌చే రక్తదానం చేయించి ఆదుకున్నారు. రక్తదానం చేసిన శివ వర్ధన్‌ను రోగి బంధువులు, ఆస్పత్రి సిబ్బంది, సేవా సమితి సభ్యులు అభినందించారు.

# యువకుని ఆత్మహత్యయత్నం

కోరుట్ల, (ప్రభాతవార్త

పట్టణంలోని 22వ వార్డుకు చెందిన ఇందూరి వెంకటరమణ కుమారుడు ఇందూరి చారి అనే యువకుడు యాసిడ్ తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వార్డు కౌన్సిలర్ మాడవేని నరేష్‌కు సమాచారం అందజేయగా, హుటాహుటిన స్థానిక కేశవ ఆస్పత్రికి తరలించగా, వైద్యులు చికిత్స నందిస్తున్నారు. యువకుని ఆత్మహత్యయత్నానికి కారణాలు తెలియరావాల్సి ఉంది.

## డిప్యూటి సీఎంను సన్మానించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

రామగిరి-(ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ శాలువాతో సన్మానించారు.మంత్రి శ్రీధర్‌బాబు స్వంత గ్రామమైన కాటారం మండలం దన్వాడ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయం మూడవ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ను రామగిరి మండలం బేగంపేట ఎక్స్ రోడ్ లోని తిరుపతి యాదవ్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా పూలబొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు.అనంతరం ఏర్పాటు చేసిన తేనీటి విందు లో పాల్గొని మంథని మీదుగా దన్వాడ కు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆశీర్వదించారు

## సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి

సిరిసిల్ల టౌన్ (ప్రభాతవార్త :



కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించినందుకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం పార్టీ కార్యాలయంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి బలోపేతానికి కృషి చేసిన నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సిరిసిల్ల ప్రాతినిత్యం వహిస్తున్న ఎమ్మెల్యే కేటిఆర్ ఎన్నికల్లో మద్యం డబ్బులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. సిరిసిల్లలో బిఆర్ఎస్ పార్టీపై 4 కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. పోలింగ్ కేంద్రంలో డబ్బులు పంచే వీడియోను ఎన్నికల అధికారికి అందజే యడం జరిగిందని అన్నారు.ప్రజాస్వామ్యన్ని అపహాసం చేస్తున్న కేటిఆర్ వెంటనే రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికలను ప్రశాంతగా నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ డిసిసి నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,గడ్డ నర్సయ్య,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో ప్రశాంతంగా ఎన్నికలు





## - కలెక్టర్ పమేలా సత్పతి పోలింగ్ ప్రక్రియపై సమీక్ష

**కరీంనగర్,ప్రభాతవార్త:** జిల్లా అధికారులు, సిబ్బంది, రాజకీయ నాయకులు, ప్రజలు అందరి సహకారంతో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి తెలిపారు. ఎన్నికల ప్రక్రియ అంతా స్మూత్‌గా నిబంధనల ప్రకారం సాగిందని తెలిపారు. మంగళవారం కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ పోలింగ్ ప్రక్రియపై సమీక్ష, స్క్రూటినీ నిర్వహించారు. ఈ కార్యక్రమం రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. పోలింగ్ ప్రక్రియ, ఈవీఎంల అంశంలో ఏమైనా ఫిర్యాదులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. ఎలాంటి అనుమానాలు ఉన్న తాము నివృత్తి చేస్తామని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పూర్తి కావడం సంతోషం కలిగిందని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 72.54 శాతం పోలింగ్ నమోదయిందని తెలిపారు. గత పార్లమెంట్ ఎన్నికల కంటే ఈసారి 3.24 పోలింగ్ శాతం అధికంగా నమోదయిందని చెప్పారు. ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం వల్లే ఈసారి కొంత పోలింగ్ శాతం పెరిగిందని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 3,67,353 మంది ఓటర్లు ఉండగా 2,22,296 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, పోలింగ్ శాతం 60.51 నమోదయిందని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో 2,33,546 మంది ఓటర్లు ఉండగా 1,76,001 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, పోలింగ్ శాతం 75.36 నమోదయిందని చెప్పారు. వేములవాడ నియోజకవర్గంలో 2,26,188 మంది ఓటర్లు ఉండగా 1,68,373 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, 74.44 పోలింగ్ శాతం నమోదయిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 2,46,547 మంది ఓటర్లు ఉండగా, 1,85,573 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని, 75.27 పోలింగ్ శాతం నమోదు అయిందని చెప్పారు. మానకొండూర్ నియోజకవర్గంలో 2,25,386 మంది ఓటర్లు ఉండగా 1,75,228 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, 77.75 శాతం పోలింగ్ నమోదయిందని వివరించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 2,50,429 మంది ఓటర్లు ఉండగా 1,84,858 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, 73.82 శాతం పోలింగ్ నమోదయిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో 2,47,701 మంది ఓటర్లు ఉండగా 1,91,361 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని, 77.25 పోలింగ్ శాతం నమోదు అయిందని వివరించారు. పార్లమెంటు పరిధిలో చూసుకుంటే మొత్తం పోలింగ్ శాతం 72.54 శాతం నమోదయిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పార్లమెంట్ పరిధిలో చూసుకుంటే మానకొండూర్ నియోజకవర్గంలో అత్యధికంగా 77.75 పోలింగ్ శాతం నమోదయిందని వివరించారు. కరీంనగర్ నియోజకవర్గంలో గతంలో కంటే ఈసారి కొంతవరకు పోలింగ్ శాతం పెరిగిందని వివరించారు. పోలింగ్ ప్రక్రియ అంతా పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. ఎక్కడా ఎలాంటి తప్పిదాలు జరగకుండా పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగడం వల్లే ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని పేర్కొన్నారు. ఇది అందరి సహకారం వల్లే సాధ్యమైందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సహకరించిన అధికారులు, సిబ్బంది ప్రజలు రాజకీయ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికలు పూర్తిగా పారదర్శకంగా జరిగాయన్నారు. ఎలాంటి తప్పిదాలు లేకుండా అధికారులు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవోలు కే.మహేశ్వర్, రమేష్‌బాబు, రాజకీయ పార్టీల నాయకులు బాస సత్యనారాయణ రావు, బండ రమణారెడ్డి, మడుపు మోహన్, సత్తినేని శ్రీనివాస్, రాజేందర్ రావ్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటి సీఎంకు ఘనస్వాగతం పలికిన శ్రీనుబాబు



**మంథని-ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం దన్వాడ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ,శివపార్వతి,గణపతి,ఆదిత్య నందికేశ్వర, భక్తాంజనేయ ఆలయ మూడవ వార్షికోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మంథనిలో పాత పెట్రోల్ బంక్ వద్ద మంగళవారం ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించిన దుద్దిళ్ళ శ్రీనుబాబు. నియోజకవర్గ కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగారం దుర్వే షావలి దర్గాను దర్శించిన

# సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్



**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త:** ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామంలో గల దుర్వేషావలి దర్గాను సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ మంగళవారం దర్శించుకున్నారు. నిర్వహకులు షేక్ అజీజ్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెటిఆర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం కెటిఆర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దర్గాపై పువ్వులు జల్లి, చాదర్ కప్పారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేటమాజీ జడ్పిటిసి సభ్యులు లక్ష్మణ రావు, బిఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణ హరి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అందె సుబాష్, సింగారం మాజీ సర్పంచ్ నర్సాగౌడ్, వాసరవేణి దేవరాజు, స్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు గౌడ్ తదితరులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా నిర్వహకులు షేక్ అజీజ్ మాట్లాడుతూ ఈ నెల 15న ఉరుసు ఉత్సవాల్లో భాగంగా కవ్వాలి కార్యక్రమాలు జరుగుతున్నాయని, ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఉత్సవాలకు తెలంగాణ నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. భక్తులందరికీ ఎలంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, రెండు రోజుల పాటు అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నేడు రాత్రి 8గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేకే మహేందర్ రెడ్డి, ఎల్లారెడ్డిపేట మండలం ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ షాదుల్లా, కాంగ్రెస్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు షేక్ సాహెబ్, మసీద్ కమిటీ ఉపాధ్యక్షులు సయ్యద్ లాల్ మహమ్మద్, మహమ్మద్ ఫజల్ పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవిఎం యంత్రాల తరలింపు పూర్తి

## - పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్





**రామగిరి-ప్రభాతవార్త :** స్ట్రాంగ్ రూమ్‌లకు ఈవిఎం యంత్రాల తరలింపు ప్రకియ పూర్తయిందని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూంలలో ఈవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియను పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తాతో కలిసి పరిశీలించారు.పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మంథని, పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఈవిఎం యంత్రాలను మంగళవారం ఉదయం స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించి భద్రపరిచామని కలెక్టర్ తెలిపారు.ఈవిఎం యంత్రాలు స్ట్రాంగ్ రూంకు తరలింపు ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగిందని ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా యంత్రాలను తరలించామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారులు జే అరుణశ్రీ, దివాకర, బి గంగయ్య,వి హనుమా నాయక్, ఏసిపిలు, సిఐలు. మంథని ఆర్డీఓ కార్యాలయ పరిపాలన అధికారి తూము రవిందర్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రత వ్యవస్థ



## - అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలి
## - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రతి పోలింగ్ బూత్ దగ్గర పోలీసు శాఖ తరుపున కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగిందని, ఇక ఓట్ల లెక్కింపు మాత్రమే మిగిలి ఉందని, ఈవిఎంల భద్రత కోసం స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రత కోసం స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడెంచల పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధి పెదదపల్లి జిల్లా మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజక వర్గాల ఈవిఎంల భద్రత కోసం రామగిరి మండలం పన్నూర గ్రామంలో గల జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసినస్ట్రాంగ్ రూమ్స్‌ను సిపి సందర్శించి, భద్రత ఏర్పాట్లను పోలీసు అధికారులతో కలిసి పరిశీలించి, అధికారులకు సూచనలు, పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఈవిఎంలను స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర పోలీసులు పటిష్ట బందోబస్తుతో భద్ర పరిచామని తెలిపారు. ఇప్పటికే స్ట్రాంగ్ రూమ్స్ వద్ద 144 సెక్షన్‌తోపాటు మూడంచెల భద్రత వ్యవస్థను అమలు చేస్తున్నామని స్థానిక పోలీసులు, ఆర్మడ్ రిజర్వ్ కేంద్ర బలగాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పహారా కాస్తున్నారని, ఎలాంటి ప్రమాదానికి, అగ్ని ప్రమాదానికి అవకాశం లేకుండా అగ్ని మాపక పరికరాలను సైతం అధికారులు అందుబాటులో ఉంచామని, స్ట్రాంగ్ రూంల వద్ద 24గంటలు సాయుధ రక్షణలో ఉంటుందని, సిసి కెమరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడుతుందని అన్నారు. స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర ఒక ఏసిపి పర్యవేక్షనలో ఒక సిఐ, ఇద్దరు ఎస్ఐలతోపాటు ఇతర సిబ్బంది 24/7 విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. సిపి వెంట స్పెషల్ బ్రాంచి ఏసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, రామగుండం సిఐ అజయ్ బాబు, ఎస్ఐలు ఉన్నారు.



# ఉపాధ్యాయులపై లాఠీఛార్జ్ చేయించిన ఆర్డీఓపై చర్య తీసుకోవాలి

**- నిబంధనల ప్రకారం టిఏ, డిఏ చెల్లించాలన్నందుకు పోలీసుల బలప్రయోగం- ఖండించిన టిఎస్ యుటిఎఫ్**



<u>పెద్దపల్లి, ప్రభాతవార్త.</u>

ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీ ఛార్జ్ చేయించడాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) పెద్దపల్లి జిల్లా శాఖ తీవ్రంగా పక్షాన తీవ్రంగా ఖండించారు. ఆర్డీఓ, పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనకేషన్ ఇవ్వాలని, పిఒ, ఎపిఒలకు రోజుకు 600, ఓపిఓలకు రూ.400 రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 691ని ఈ నెల 11న విడుదల చేసిందని, ఆ ఉత్తర్వుల ప్రకారమే మెదక్ నియోజక వర్గ పరిధిలోని మెదక్, నర్సాపూర్, సిద్ధిపేట, గజ్వేల్ నియోజక వర్గాల్లో పిఒ, ఎపిఓలకు రూ.3150లు చెల్లించగా, నారాయణఖేడ్‌లో 2400 మాత్రమే ఇచ్చారని, ఒకే పార్లమెంట్ నియోజక వర్గంలో రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీఓ ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీఛార్జ్ చేసి ఉపాధ్యాయులను గాయపరిచారని, నిబంధనలను పాటించకుండా, ప్రశ్నించిన ఉపాధ్యాయులపై దౌర్జన్యం ఆర్డీఓ, పోలీసులపై చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాంపల్లి లక్ష్మణ్, గద్దె శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# పెద్దపల్లి వార్త



**పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ**

## దేశంలో మోడీ చేసిన అభివృద్ధి తోనే ఎంపీ అభ్యర్థి గోమాస గెలుపు ఖాయం

**- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్**



<u>పెద్దపల్లి, ప్రభాతవార్త.</u>

దేశంలో మోడీ చేసిన అభివృద్ధి పథకాలతోనే ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గెలుపు ఖాయమని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంఒల ఆయన మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ రెండు లక్షల మెజారిటీతో గెలుస్తున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత రెండు నెలల నుంచి బిజెపి పార్టీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గెలుపు కోసం రాత్రింభవళ్లు పని చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. వారి కష్టం వృథా కాకుండా పెద్దపల్లి పార్లమెంట్ ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా బిజెపి అభ్యర్థి గెలుస్తున్నారని అన్నారు. బిజెపికి రైతులు, మహిళలు, యువకులు, ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరూ కూడా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పది సంవత్సరాలలో సుపరిపాలనపై విశ్వాసంతో ఉటు వేశారని, ఎవరిని అడిగిన ప్రతి పది మందిలో ఏడు, ఎనిమిది మంది బిజెపి పార్టీకే ఓటు వేశామని అంటున్నారని, గత ఎన్నికలలో కూడా ఎలాంటి ప్రభావం లేని ఆదిలాబాద్, నిజామాబాద్ పార్లమెంట్‌లలో బిజెపి గెలవడం జరిగిందన్నారు.

అలాగే కరీంనగర్ పార్లమెంట్‌లో భారీ మెజారిటీతో ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న ఆ పార్లమెంట్‌లో బండి సంజయ్ కుమార్ బిజెపి ఎంపీ అభ్యర్థిగా గతంలో గెలిచారని, ఫైనల్ గెలుపోటములు నిర్ణయించేది కేవలం ఓటర్లు మాత్రమేనని, వంద శాతం ప్రతి బూత్‌లో, ప్రతి ఊర్లో బిజెపి గెలవాలని, బిజెపికి స్వతహాగా ఓటు వేయడం జరిగిందని, వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీకి అండగా ఉన్న పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు, మహిళలకు, యువతకు, రైతులకు, పార్టీ గెలుపు కోసం అహర్నిషలు కష్టపడిన ప్రతి కార్యకర్తకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షీలారపు పర్వతాలు, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, తంగెడ రాజేశ్వర రావు, పోల్సాని సంపత్ రావు, మండల అధ్యక్షులు కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, కోదాటి రమణ రావు, రాజన్నపటేల్, కారంగుల శ్రీనివాస్, కొప్పుల మహేష్, చిలువేరు సంపత్, కూకట్ల నాగరాజు, కౌన్సెలర్ రాజం మహంత కృష్ణ, ఎర్రోళ్ల శ్రీకాంత్, పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్, గుడ్ల సతీష్, చిలుక తిరుపతి, మధూకర్ పలువురు పాల్గొన్నారు.

## బావిలో పడి గొర్రెల కాపరి మృతి

జూలపల్లి,ప్రభాతవార్త : వివరాల్లోకి వెళితే అబ్బాపూర్ గ్రామానికి చెందిన నిట్టు మల్లయ్య తండ్రి ముజ్యాలు, 65సంవత్సరాలు,కుర్మా అనుమతడు గొర్రెలు కాస్తూ జీవిస్తున్నాడు. సోమవారం రోజున ఉదయం ఓటు వేసి 10 గంటల సమయంలో గొర్రెలను తోలుకొని ఇంట్లో నుండి వెళ్ళినాడు సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోయే సరికి మృతుని భార్య బంధువులు వేతుకుచుండగా మంగళవారం రోజున ఉదయం 6 గంటలకు అబ్బాపూర్ గ్రామ శివారులోని పోచమ్మకుంట సమీపంలోని కచ్చు బీరయ్య వ్యవసాయ బావిలో మృతుని శం కనిపించిందని మృతుని భార్య అయిన నిట్టు కనకమ్మ ధరకాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై ఎన్.శ్రీధర్ తెలపడం జరిగింది.



## మండలం ప్రజలకు,బిఆర్ఎస్ కుటుంబ సభ్యులుకు కృతజ్ఞతలు

**- ఎంపిపి స్రవంతి మోహన్‌రావు**

<u>ఎలిగేడు,ప్రభాతవార్త :</u>



2024 పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గెలుపు కొరకు పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆదేశాలతో ఎండలో సైతం నెల రోజులుగా పట్టుదలతో,అలుపెరుగని ప్రచారం నిర్వహించిన ఎలిగేడు మండల బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలకు,పోలింగ్ ఏజెంట్లకు,జాతీయ పార్టీలు కాంగ్రెస్,బిజేపి మీద నమ్మకం లేక ఇంటి పార్టీ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపిన ఎలిగేడు ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు.

## పెద్దాపూర్ చెరువుకు తూము (సెటర్ను) ఏర్పాటు చేయాలి

**- ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకెళ్ళ లక్ష్మీ నరసయ్య**

<u>జూలపల్లి,ప్రభాతవార్త :</u>



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామ శివరులో గల పెద్దాపూర్ చెరువుకు తూము సెటరు లేకపోవడంతో ఉసికె సంచుల్లో ఉసుకే పోసి కట్టవేశారు. అట్టి కట్టను ఉస్కె సంచులను కొందరు వ్యక్తులు ఆ సంచులను తరసుగా తీసే సరికి చెరువుల ఉన్న నీరు వృధాగా వెళుతున్నాయి. ఈ వేసవికాలంలో పశుపక్షాదులకు,త్రాగు,సాగు నీరుకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. నీరు అలానే వృధాగా వెళితే చెరువు ఎండిపోయే ప్రమాదం ఉంది అని పెద్దాపురం గ్రామస్థులు వేడుకుంటున్నారు. ఈ సమస్యను నీటి పారుదలశాఖ అధికారులు దృష్టి సారించి తూముకు ఆన్ ఆఫ్ సెటర్‌ను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. తూము వద్ద ఉన్న నాయకులు,గ్రామస్థులు సంకెళ్ల లక్ష్మీనరసయ్య, కల్లేపల్లి ఉమేందర్,కంకణాల వెంకటేష్,కంకణాల రవి ఉన్నారు.

## కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

<u>పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.</u>

2024-25 విద్యా సంవత్సరానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ వారిచే కార్పొరేట్ కళాశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగైలేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 మార్చిలో 10వ తరగతి పరీక్షలలో 7.0 జిపిఎ కంటే ఎక్కువ మార్కులు వచ్చిన ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇబిసి, మైనారిటీ, డిజెబుల్డ్ గ్రామీణ ప్రాంత విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణఇపాస్.సిజిజి.జిఓవి.ఇన్‌లో మే 30లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఆలయ వార్షికోత్సవం పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే



<u>గోదావరిఖని, ప్రభాతవార్త.</u>

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ 3వ వార్షికోత్సవం మంగళవారం జరిగింది. రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అర్చకులు అందజేశారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

జూలపల్లి,ప్రభాతవార్త : వివరాల్లోకి వెళితే జూలపల్లి గ్రామానికి చెందిన పాఠకుఅల నర్సయ్య తండ్రి మల్లయ్య,48 సంవత్సరాలు, ఎస్సీమాల అఉమతాడు తన ఇంట్లో తేది 10.05.2024 రోజున ఉదయం 9 గంటలు సమయంలో అతని ఇంట్లో రక్త గాయాలతో పడి ఉండగా అదే గ్రామానికి అమరగాని రామకృష్ణ,నంధగుల భూపతిలు చూసి పాటకుల సతీష్‌కు చెప్పగా అతను వెంటనే నర్సయ్యను కరీంనగర్ లో ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడి నుండి మెరుగయిన చికిత్స గురించి ప్రతిమ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం 12.03 గంటలకు చనిపోయినాడని మృతుని మరణం మీద అనుమానం ఉందని అతని తమ్ముడు అయిన పాఠకుల ఓదెలు ఇచ్చిన ధరకాస్తు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై ఎన్.శ్రీధర్ తెలపడం జరిగింది.



# అంధకారంలో చందుర్తి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో గప్పు బావి ప్రాంతంలో అంధకారం నెలకొంది. వీధి లైట్లు వెలగకపోవడంతో అంధకారం నెలకొనడంతో మండల కేంద్ర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే ఈ పరిస్థితి నెలకొందని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శి స్పందించి వీధి లైట్లు వెలిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.

# పిల్లలతో సరదాగా క్రికెట్ ఆడిన నాస్కాబ్ చైర్మన్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు మంగళవారం గంభీరావుపేట మండలంలో సరదాగా పిల్లలతో కలిసి క్రికెట్ ఆటలో పాల్గొన్నారు. పిల్లలతో కలిసి కొద్దిసేపు ఆటవిడుపుగా వారితో ముచ్చటిస్తూ బ్యాటింగ్ చేశారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్నికల పర్వం

– నిశ్శబ్దంలో పల్లెలు

చందుర్తి, ప్రభాతవార్త.

లోక్ సభ ఎన్నికల పర్వం ముగియడంతో పల్లెల్లో నిశ్శబ్దత నెలకొంది. నెల రోజుల నుంచి గ్రామాల్లో అన్ని పార్టీల వారు బూత్‌ల వారికి డబ్బులు కేటాయించడంతో గ్రామంలో ప్రతి రోజూ విందు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియ సోమవారం ముగియడంతో పల్లెల్లో పార్టీల అలజడి లేకుండా పోయింది.

# ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ అమానుషం

నడిగూడెం, మే14, ప్రభాతవార్త :

నారాయణఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు తమకు రావాల్సిన ఐదు రోజుల భత్యం ఏకరీతిగా ఇవ్వాలని డిమాండ్ చేయగా ... విధుల్లో ఉన్న ఉపాధ్యాయులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అమానుషమని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముత్తయ్య, ప్రధాన కార్యదర్శి సీ.హెచ్.భిక్షం అన్నారు. లాఠీచార్జ్‌ని ఖండించారు. న్యాయంగా తమకు రావాల్సిన వేతన భత్యాలను ఇవ్వాలని అడిగిన వారిపై పోలీసులను ప్రయోగించడం అత్యంత దారుణమని అన్నారు. ఎన్నికల శిక్షణలో విధుల నిర్వహణలో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేశారని అన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ఆంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకార్చనలు

నార్కట్‌పల్లి, మే 14 ప్రభాతవార్త

మండలంలోని మాండ్ర గ్రామ శివారులో స్వర్ణగిరి యందు వెలసిన శ్రీ పట్టాభిరామచంద్రస్వామి దేవస్థానం లో కొలువైఉన్న క్షేత్రపాలక శ్రీ ఆంజనేయస్వామికి మంగళవారం సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకార్చనలు నిర్వహించారు.రాముని ఎదురుగా నిలిచిన ఆంజనేయస్వామి విగ్రహానికి పంచామృతాభిషేకములు, సింధూర అభిషేకములు నిర్వహించిన అనంతరం ఆంజనేయ స్వామి కి శతనామావళి పూజ, ఆకు పూజలను అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు, మణికంఠాచార్యులు వేదమంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు.కార్యక్రమాలలో దేవాలయ వ్యవస్థాపకులు ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు, భక్తులు చొల్లేటి రామకృష్ణచార్యులు మమత, గుంటోజు రవిచారి, అమృతచారి, యాట వెంకన్న, ప్రజ్ఞాపురం సత్యం తదితర భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెరువులోని మట్టిని ఎత్తిపోస్తున్న కూలీలు

రుద్రంగి, మే 14, ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని చెరువు పూడికతీత పనులు ప్రారంభం, గోలెపులొద్ది చెరువులో 10 లక్షల రూపాయల ఉపాధి హామి పథకం నిధులతో పూడిక తీత పనులు ఉపాధి హామి అధికారులు మంగళవారం ప్రారంభించారు. చెరువులో నీరు నిలిచేందుకు వీలు లేకపోవడంతో రైతుల దరఖాస్తు చేసుకోవడంతో ఉపాధి హామి అధికారులు చెరువులో పూడికతీత పనులకు ప్రతిపాదనలు పంపారు. మండల కేంద్రంలోని గోలెపులొద్ది చెరువులో 120 మంది కూలీలతో చెరువు పూడిక తీత తీసి మట్టిని రైతుల పొలాలకు తరలించడం జరుగుతుందని ఉపాధిహామి సిబ్బంది తెలిపారు.

# పోలింగ్ ముగిసింది విశ్రాంతి తీసుకుంటున్న పార్టీల కార్యకర్తలు

ఇల్లంతకుంట, మే 14, ప్రభాతవార్త :

పార్లమెంట్ ఎన్నికల కోసం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుండి పోలింగ్ ముగిసే అంతవరకు ఉరుకుల పరుగులతో ఉన్న ఆయా పార్టీల కార్యకర్తలు విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రొద్దున లేస్తేనే ఆయా పార్టీల కార్యకర్తలు జండా చేతబట్టి ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి కార్మికుల వద్దకు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. బైక్ ర్యాలీలు రోడ్‌షోలు అన్నింట ముందుండి నడిపించింది. ఆయా పార్టీల కార్యకర్తలు పార్టీ కోసం 25 రోజులు కష్టపడి పనిచేసిన పార్టీల కార్యకర్తలు పోలింగ్ ముగిసిన అనంతరం ఓ పనైపోయిందని విశ్రాంతి తీసుకుంటున్నారు. మాకు ఇన్ని ఓట్లు వస్తాయి మాకు ఇన్ని ఓట్లు పడ్డాయి అని లెక్కలు వేసుకుంటున్నారు. ఆయా పార్టీల కార్యకర్తలు వచ్చే నెల ఓట్ల లెక్కింపు వరకు విశ్రాంతి దొరికిందని కార్యకర్తలు ఊపిరి పీల్చు కుంటున్నారు.

# భువనగిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ మంచి ఫలితాలను సాధిస్తుంది

– మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నార్కట్‌పల్లి, మే 14 ప్రభాతవార్త** సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు అనుకూలంగా మంచి ఫలితాలు వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలు ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేసినా, తప్పుడు కేసులు పెట్టినా భయపడకుండా ప్రతిపక్ష పార్టీ దుర్మార్గపు చర్యలను తిప్పి కొట్టే విధంగా ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవ్వరికీ భయపడకుండా పార్టీ కోసం కష్టపడి ఎంపి అభ్యర్థి క్యామా మల్లేష్ గెలుపుకు ప్రతి ఒక్క ఓటరును ప్రోత్సహించిన నాయకులు కార్యకర్తల కష్టం ఫలితం జూన్ 4 విడుదలౌతుందని మంచి ఫలితాలు వస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు.పార్టీ గెలుపుకు కృషి చేసిన ఎంపిపిలు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలకు, ప్రజా ప్రతినిధులుకు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలకు, సోషల్ మీడియా వారియర్లకు ముఖ్యంగా నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# బిసి సంక్షేమసంఘం మండల అధ్యక్షులుగా పెండోట నగేష్

**కట్టంగూర్, మే 14.ప్రభాతవార్త** బిసి సంక్షేమ సంఘం మండలశాఖ నూతన అధ్యక్షులుగా పెండోట నగేష్‌ను నియమిస్తూ జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్ ఉత్తర్వులు జారీ చేసి నియామకపత్రాన్ని అంద జేశారు. ఈమేరకు మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన సమా వేశంలో జిల్లా అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్ మాట్లాడుతూ బిసిలంతా ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపు నిచ్చారు. బిసి సంఘం బలోపేతానికి నగేష్ కృషి చేస్తాడని ఈసందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెండోట నగేష్ మాట్లాడుతూ బిసిలను సంఘటితం పర్చి మండలంలో బిసి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేస్తానని వెల్లడించారు.ఈసందర్భంగా తన నియామకానికి కృషిచేసిన బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్‌కు, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు పోగుల చిన్ననర్సింహగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బిసి సంఘం నియోజకవర్గ కార్యదర్శి భూపతి గణేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పట్ట పగలే ఓ ఇంట్లో దొంగతనానికి చొరబడ్డ వ్యక్తి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని రెడ్డి ఐలయ్య ఇంటిలో అనుమానాస్పదంగా ఒక వ్యక్తి చొరబడి ఇంటి వాళ్లను బెదిరించడంతో దొంగగా అనుకొని అనుమానంగా అరవడంతో చుట్టూ పక్కల వాళ్లు వచ్చి పట్టుకొని తంగళ్ళపల్లి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారించగా, తను మిరుదొడ్డి మండలం అంటూ తడబడుతూ సమాధానాలు చెప్పడంతో పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. నాలుగు రోజుల క్రితం మైలారం మల్లన్న గుడిలో దొంగతనం జరిగి రెండు గంటలు, ఇత్తడి మల్లన్న విగ్రహాన్ని సైతం ఎత్తుకెళ్లారు. ఇలా గ్రామంలో వరుసగా దొంగతనాలు జరుగుతండటంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.



# పరామర్శ

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొలపురి మల్లేశం ఇటీవల రెండు రోజుల క్రితం వడదెబ్బ తగిలి మృతిచెందగా వారి కుటుంబాన్ని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం తొగరుమామిడికుంట కు చెందిన మంగళపల్లి అనసూర్య ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి మంగళవారం గ్రామస్తులు చేయూతనందించారు. గ్రామానికి చెందిన గాజులపల్లి వినోద మూడు సంవత్సరాల క్రితం మరణించగా, తండ్రి ముత్యం గత వారం రోజుల క్రితం మృతిచెందాడు. తల్లితండ్రులు మృతిచెందడంతో అనాథలైన వారి ఇద్దరు చిన్నారులకు గ్రామస్తులు రూ. 36,300 ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మనస్సున్న దాతలు ఎవ్వరైన అనాథలైన చిన్నారులను ఆదుకోని ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు ఈ సందర్భంగా కోరారు.